డిజిటల్ మీడియాలో అగ్రగామిగా ముందుకు సాగుతున్న
Digital, tmedia.net.in
Editor : Nagamalli Murali Krishna
★ సామాజికం... ప్రజల పక్షంగా... ★
కేంద్ర ప్రభుత్వ ఐటీ ఎథిక్స్ కోడ్‌కు అనుగుణంగా నడుస్తున్న
T MEDIA
— E-PAPER —
మీయిన్స్ ఎడిషన్ | సామాజికం... ప్రజల పక్షంగా... | ప్రజా స్వరం - మా ధ్యేయం
ఈ పేపర్‌కు జిల్లా వారీగా ఫ్రాంచైజీలు ఇవ్వబడుతున్నాయి.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి. కాల్ చేయండి: 8919710365
సంస్థాపన :
సంచిక : 255
సంపుటి : 8
పేజీలు : 3
SCAN TO VISIT
GSTIN 36FDKPS1308P1ZX | Analytics ID UA-194163459-1 | Domain ID DC7812B9B3101414BB98847D724E48B3A-IN
నిజాయితీగా... నమ్మకంతో... సమాజం కోసం... ప్రజల పక్షంగా...
Following IT Ethics Code of Government of India | www.tmedia.net.in | /tmediadigital

Digital, tmedia.net.in
టీ-మీడియా
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 100
సంచిక : 222
పేజీలు : 3
గురువారం, ఏప్రిల్ 23, 2026
GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN



### ఆర్టీసీ కార్మికుల సమ్మె

# కదలని ప్రగతి రథచక్రం

**టి మీడియా, ఏప్రిల్ 22 ,మహబూబాబాద్:** ఆర్టీసీ కార్మికుల సమ్మెతో జిల్లాలో బస్సు సర్వీసులు పూర్తిగా నిలిచిపోయాయి. తెల్లవారు నుంచే డిపోల ఎదుట డ్రైవర్లు, కండక్టర్లు సమ్మెకు దిగడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వరంగల్ ఆర్టీసీ రీజియన్ పరిధిలో 9 డిపోల వద్ద సమ్మె ప్రారంభించారు.కార్మికులు సమ్మెకు దిగడంతో మొత్తంగా వెయ్యికి పైగా ఆర్టీసీ, అద్దె బస్సులు ముందుకు కదలని పరిస్థితి ఏర్పడింది. రీజియన్ పరిధిలో ఆర్టీసీ రెగ్యులర్ సిబ్బందితోపాటు 600 మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కలిపి



మొత్తంగా 3,900 మంది కార్మికులు సమ్మె బాట పట్టారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో నుండి ఒక్క బస్సు కూడా బయటకు తీయలేదు. డ్రైవర్లు, కండక్టర్లు , కార్మికులు విధులు బహిష్కరించి ఆర్టీసీ బస్టాండులో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఆర్టీసీ కార్మికులు సమ్మె కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# ఇల్లందు అభివృద్ధికి రూ.50 కోట్లు

## -ప్రజాప్రతినిధులు సేవాభావంతో పనిచేయాలి -మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**టీ మీడియా, ఏప్రిల్ 22, ఇల్లందు:** మున్సిపాలిటీ పరిధిలో రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బుధవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ అంకిత్, ఐటిడిఏ పీవో రాహుల్ తదితరులు పాల్గొన్నారు.పర్యటనలో భాగంగా మంత్రి ఇల్లందు 10వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తడికమల్ల భాగ్యమ్మ, కోడిమల్ల లక్ష్మి గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని, పూజలు నిర్వహించి లబ్ధిదారులతో కలిసి గృహాలను ప్రారంభించారు. అనంతరం ఇల్లందు మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన చైర్‌పర్సన్ గది ప్రారంభించి, చైర్‌పర్సన్ కిరణ్ మిత్రకు శుభాకాంక్షలు తెలిపారు. ఆపై మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇల్లందు పట్టణ అభివృద్ధికి ప్రత్యేక మున్సిపల్ సమావేశం ఏర్పాటు చేసి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చుతామని అన్నారు . ఇల్లందు అభివృద్ధికి రూ.50 కోట్లు మంజూరు చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం, త్వరలో రెండు విడతల్లో నిధులు విడుదల చేయనున్నట్లు వెల్లడించారు.ప్రజల శ్రేయస్సే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రాజకీయాలకు అతీతంగా అందరికీ సమానంగా అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేయాలని సూచించారు. వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు ప్రతిరోజూ సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలతో నిత్యం సంబంధం పెంచుకుంటూ ఉదయం, సాయంత్రం సమయం కేటాయిస్తే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు.ప్రజా ప్రభుత్వం నిరంతరం ప్రజల కోసం పని చేస్తుందని, ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యతగా ప్రజలకు సేవ చేయాలని మంత్రి కోరారు. కొత్తగా ఎన్నికైన సభ్యులు అనుభవం లేదని భావించకుండా అధికారులతో సమన్వయం చేసుకొని సమస్యలను పరిష్కరించాలని సూచించారుఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ , మంత్రి నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఎన్నికల్లో ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో 200 నుంచి 700 ఓట్ల మెజారిటీతో గెలుపొందారున్నారు. కొత్తగా వార్డు కౌన్సిలర్లు ప్రతి వార్డులో సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూలి , ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డుల్లో పారిశుద్ధ్యం, లైటింగ్, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. వేసవిలో నీటి సమస్యలు లేకుండా ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని, వాట్సాప్ గ్రూప్‌ల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేస్తూ సమస్యలను తక్షణమే పరిష్కరిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, గృహ నిర్మాణ శాఖ ఫీడింగ్ రవీందర్ నాథ్, తాసిల్దార్ ఎంపీడీవో ధన్సింగ్,మున్సిపల్ వైస్ చైర్మన్ రాజు, మున్సిపల్ కమిషనర్ సంబంధిత శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్లు, డ్రైనేజీ, కాలనీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



**అభివృద్ధి పనులకు**

**శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**



**టీ మీడియా, ఏప్రిల్ 22, ఖమ్మం:**విస్తృత రోడ్లు, 24 గంటల త్రాగునీరు, విద్యుత్ తో, శాంతియుత వాతావరణంతో పరిశుభ్రమైన నగరంగా ఆదర్శంగా ఖమ్మం నిలిచేలా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.బుధవారం ఖమ్మం నగర కార్పొరేషన్ ఆర్టీఓ కార్యాలయం వద్ద కోటి 46 లక్షల రూపాయల వ్యయంతో ఆర్టీఓ ఆఫీస్ నుంచి బైపాస్ రోడ్డు వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులు, విజయనగర కాలనీలో 50.85 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూలి ఖమ్మం నగరాన్ని విస్తృత రహదారులు, 24 గంటల తాగునీటి సరఫరా, 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరాతో అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. శాంతియుత వాతావరణంతో పాటు పరిశుభ్రమైన నగరంగా ఖమ్మంను తీర్చిదిద్దుతామని చెప్పారు. రాష్ట్రంలో ఇతర మున్సిపాలిటీలు ఖమ్మాన్ని ఆదర్శంగా తీసుకునేలా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేస్తానని, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి దేవుడు తగిన శక్తి ఇవ్వాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు. పేదలు, మధ్యతరగతి, ధనికులు అనే తేడా లేకుండా అందరికీ అవసరమైన సదుపాయాలు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. త్వరలో ఖమ్మంకు రింగ్ రోడ్ ఏర్పాటు కానుందని, ట్రాఫిక్ సమస్యలు త్వరలో పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. నగర అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు మెరుగైన మౌళిక వసతులు కల్పించడమే లక్ష్యంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రతి డివిజన్‌లో సమగ్ర అభివృద్ధి పనులు చేపట్టి ఖమ్మంను ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూ తుమ్మల అంటేనే అభివృద్ధి అని, ఖమ్మం నగరాన్ని నాలుగు వైపులా సమగ్రంగా అభివృద్ధి చేసే దిశగా మంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు.రాజకీయాలకు అతీతంగా ప్రతి డివిజన్‌కు నిధులు కేటాయిస్తూ సమాన అభివృద్ధిని సాధిస్తున్నామని

మిగతా 3లో





## ప్రజాసమస్యలపై ఎన్డీ ఉద్యమాలు

### చెన్నంగులగడ్డలో లెనిన్ జయంతి నిర్వహణ

**టీ మీడియా,ఏప్రిల్22, సింగరేణి (కారేపల్లి):** ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఉద్యమాలు నిర్మించి పోరాటం చేస్తుందని ఆ పార్టీ కారేపల్లి--కామేపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి భూక్య శివ అన్నారు.బుధవారం కారేపల్లి మండలం పాత చెన్నంగులగడ్డలో లెనిన్ జయంతి సందర్భంగా సీపీఐ(ఎంఎల్) ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా భూక్య శివ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు.దేశంలో మతోన్మాద, ఫాసిస్టు విధానాలు పెరుగుతున్నాయని, ప్రశ్నించే వారిపై నిర్బంధం పెరుగుతోందని ఆయన విమర్శించారు.దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు మళ్లిస్తున్నారని,సాధారణ ప్రజల సమస్యలు పరిష్కారం కాని పరిస్థితి నెలకొన్నదన్నారు.సమ సమాజ స్థాపనకు నూతన ప్రజాస్వామిక విప్లవమే మార్గమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## సింగరేణి సర్పంచ్ ను శాలువాతో సన్మానించిన డిపిఓ

**టీ మీడియా,ఏప్రిల్22, సింగరేణి (కారేపల్లి):** ఖమ్మం జిల్లా సింగరేణి మండలం కారేపల్లి గ్రామపంచాయతీలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం(ఎండోమెంట్) కి సంబంధించిన వారాంతపు సంత నుండి గ్రామపంచాయతీకి రావలసిన పన్నును సమర్ధవంతంగా వసూలు చేసినందుకు ఖమ్మం జిల్లా డీపీఓ తేజావత్ రాంబాబు బుధవారం స్థానిక సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ)ను శాలువాతో సన్మానించారు.గ్రామపంచాయతీ ఆదాయాన్ని పెంచే దిశగా తీసుకున్న చర్యలు అభినందనీయమని ఈ సందర్భంగా డీపీఓ పేర్కొన్నారు.పంచాయతీ రావలసిన పన్ను ను సక్రమంగా వసూలు చేసి అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్,గ్రామ పంచాయతీ కార్యదర్శిలు, గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఒక్క కేంద్రంతో రైతులకు ఇబ్బందులు

### హమాలీ ఖర్చులు ప్రభుత్వమే భరించాలి -- సీపీఐ(ఎం)

**టీ మీడియా,ఏప్రిల్22,సింగరేణి(కారేపల్లి):** ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల కొరతతో రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే. నరేంద్ర తెలిపారు. బుధవారం మాదారం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల సమస్యలను తెలుసుకున్నారు.మండలంలో వేల ఎకరాల్లో సాగు జరిగినప్పటికీ ఒక్క కేంద్రానికే పరిమితం చేయడం వల్ల దూర ప్రాంత రైతులు అధిక ఖర్చుతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. హమాలీ, రవాణా, లారీ మామూలు పేరుతో రైతులపై అదనపు భారం పడుతోందని విమర్శించారు. రైతులకు ఎలాంటి ఖర్చులు లేకుండా ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు ముండ్ల ఏకాంబరం, కార్యదర్శి వజ్జా రామారావు, నాయకులు తుమోజు రామ్మూర్తి, పాపినేని నాగేశ్వరరావు, పొట్లకాయల రమేష్, జడల నాగేశ్వరరావు, రజిని, కిలారి అప్పారావు, బానోత్ సీతారాములు, ధర్మసోత్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : బాగం

### -సమ్మెకు సిపిఐ ప్రజా సంఘాల సంపూర్ణ మద్దతు



**టీ మీడియా, ఏప్రిల్ 22,ఖమ్మం :** రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి ఆర్టీసి కార్మికుల డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చమని ఆర్టీసి కార్మికులు కోరుతున్నారని ఆయన తెలిపారు. ఆర్టీసి సమ్మెను పురస్కరించుకుని సిపిఐ, ఏఐటియుసి, ప్రజా -సంఘాల కార్యకర్తలు బుధవారం అర్ధరాత్రి నుంచి ఖమ్మం డిపో వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు. బస్సుల రాకపోకలను అడ్డుకున్నారు. ఈ సందర్బంగా హేమంతరావు మాట్లాడుతూ 2019లో 52 రోజులు సమ్మె జరిగినప్పుడు సమ్మెకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు ఇచ్చిందని అప్పుడు ఏ సమస్యల పరిష్కారం కోసం కార్మికులు సమ్మె చేశారో ఇప్పుడు అదే సమస్యల పరిష్కారానికి సమ్మె చేస్తునప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను మేము అధికారంలోకి రాగానే చేపడతామని చెప్పిన రేవంత్రెడ్డి ప్రభుత్వం ఇప్పుడు ఎందుకు పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తుందని హేమంతరావు ప్రశ్నించారు. ఆర్టీసి కార్మికులది గొంతెమ్మ కోర్కెలు కావని ప్రభుత్వం మహాలక్ష్మి పథకం పేరుతో ఇంత ప్రజాదరణ పొందుతుందంటే దాని వెనక కార్మికుల కష్టం ఉందన్నారు. పిఆర్సి అమలు కోసం 50 రోజుల క్రితమే సమ్మె నోటీసు ఇచ్చినా ఈ ప్రభుత్వం కనీసం స్పందించ లేదని ఇప్పుడు మరో నాలుగు వారాల సమయం కోరడ మంటే కార్మికులను వంచించడమేనన్నారు. ఆర్టీసి కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం జరిగేంత వరకు సమ్మె కొనసాగుతుందని సమ్మెకు సిపిఐ సంపూర్ణ మద్దతు ప్రకటించి ఆందోళనలో పాల్గొంటుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం తక్షణం ఆర్టీసి జేఏసిని చర్చలకు పిలవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వంలో విలీనం, పిఆర్సి అమలు, వేతన సవరణ తదితర అంశాలను పరిష్కరించాలని హేమంతరావు కోరారు. ఆందోళన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, తోట రామాంజనేయులు, ఏఐటియుసి నాయకులు పిల్లి రమేష్, గాదె లక్ష్మి నారాయణ, పి. మోహన్రావు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు గడ్డం మల్లయ్య మృతి



**టీ మీడియా,ఏప్రిల్22, సింగరేణి (కారేపల్లి):**సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు, కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లికి చెందిన గడ్డం మల్లయ్య (65) బుధవారం మృతి చెందారు.కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తుదిశ్వాస విడిచారు.మల్లయ్య మృతదేహాన్ని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మెరుగు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యుడు కొండబోయిన నాగేశ్వరరావు సందర్శించి పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించారు.అనంతరం దాసరి సైదులు అధ్యక్షతన నిర్వహించిన సంతాప సభలో వారు మాట్లాడుతూ, ఉసిరికాయలపల్లి ప్రాంతంలో పార్టీ అభివృద్ధికి మల్లయ్య చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు.సింగరేణి ఉద్యోగిగా పనిచేసిన సమయంలో సిఐటియులో చురుకైన పాత్ర పోషించారని గుర్తు చేశారు.పార్టీ కార్యక్రమాల్లో తనతో పాటు తన భార్య గడ్డం ధనమ్మను కూడా భాగస్వామ్యం చేసేవారని తెలిపారు.మల్లయ్య మృతి పార్టీకి తీరని లోటని వారు అన్నారు.ఆయనకు భార్య ధనమ్మ, ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.నివాళులు అర్పించిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు మెరుగు రమణ, వైరా డివిజన్ కమిటీ సభ్యుడు బానోత్ బన్సీలాల్, శాఖ కార్యదర్శి తేజావత్ చందర్, నాయకులు పచ్చిపాల నరసయ్య, ఎల్లావుల రాములు, కడారి నాగేశ్వరరావు, ఎల్లబోయిన రామారావు, సర్పంచ్ గుగులోతు వరలక్ష్మి రాజు, మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు పచ్చిపాల తిరపయ్య, కొమ్ము వెంకన్న, రెడ్డెబోయిన జగ్గయ్య, పచ్చిపాల వెంకట్, సోమయ్య, రవి, కొమరయ్య, ఐలయ్య, రమేష్, దేవుజ పాల్గొన్నారు.

# సాయమ్మ చెరువులో అక్రమ మట్టి రవాణా



**టీ మీడియా, ఏప్రిల్ 22, టేకులపల్లి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని కొత్తతండా జి గ్రామ పంచాయితీ సమీపంలో ఉన్న సాయమ్మ చెరువులో గత నెల రోజులుగా అక్రమంగా మట్టి తవ్వకాలు కొనసాగుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చెరువులో నుండి భారీగా మట్టిని తోడి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామస్తుల వివరాల ప్రకారం.. కొంతమంది అక్రమదారులు ప్రజాప్రతినిధుల అండదండలతోనే ఈ మట్టి రవాణా నిర్వహిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఇతర అవసరాలకు మట్టి అవసరాన్ని ఆసరా చేసుకుని ఒక్కో ట్రాక్టర్కు రూ.400 నుండి రూ.500 వరకు వసూలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ అక్రమ తవ్వకాల వల్ల చెరువు ఆకృతి దెబ్బతినడంతో పాటు భవిష్యత్‌లో ప్రమాదాలు చోటుచేసుకునే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి అక్రమ మట్టి తవ్వకాలను అరికట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. దీనిపై టేకులపల్లి తాసీల్దార్ ఎల్.వీరభద్రంను వివరణ కోరగా మట్టి రవాణాకి ఎటువంటి అనుమతి ఇవ్వలేదని, మట్టి రమణపై ఏ విధమైన ఫిర్యాదు రాలేదని, అక్రమ మట్టి రవాణా చేస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

### రోడ్లు, డ్రైనేజీ, కాలనీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

చెప్పారు.నగరంలో రోడ్డు విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మంత్రి ఎవరినీ నొప్పించకుండా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. యూజీడీ పనులు జరుగుతున్నాయని, వెలుగు మట్ల ప్రాంతంలో ప్రజలకు మెరుగైన పర్యావరణం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. మోడల్ మార్కెట్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, కేబుల్ బ్రిడ్జి, మున్నేరు రిటైనింగ్ వాల్ పనులు కూడా జరుగుతున్నాయని చెప్పారు. రాబోయే మూడు సంవత్సరాల్లో ఖమ్మం నగరం ఆదర్శ నగరంగా మారుతుందని, మంత్రి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు అందరూ సహకరించాలని కోరారు.ఖమ్మం మునిసిపల్ కార్పోరేషన్ కమీషనర్  అభిషేక్ అగస్త్య మాట్లాడుతూలి నేడు రూ.50.85 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు, ఆర్టీఓ ఆఫీస్ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. మంత్రి మార్గదర్శకత్వంలో నగర పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ప్రధాన రహదారుల విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, అన్ని డివిజన్లలో రోడ్డు పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సంబంధిత జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.



## వేసవిలో ప్రజలకు ఉపశమనం...

## చలివేంద్రం ప్రారంభం

### త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోండి -- డీపీవో

**టీ మీడియా,ఏప్రిల్22, సింగరేణి (కారేపల్లి):** కారేపల్లి మండలం అప్పాయిగూడెంలో బుధవారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జిల్లా పంచాయతీ అధికారి టి. రాంబాబు ప్రారంభించారు.వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలు, బాటసారుల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని సర్పంచ్ దండు ప్రవీణ్, కార్యదర్శి కృష్ణవేణిని డీపీవో ప్రశంసించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజాపాలన--ప్రజాప్రణాళిక 99 రోజుల కార్యాచరణను వేగవంతం చేయాలని,అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ డి.పుష్పలత, డీఈ నరసింహారావు, ఎంపీవో మల్లెల రవీంద్ర ప్రసాద్, ఏఈ నరేంద్రరావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు భూక్యా రంజిత్ కుమార్, ఉప సర్పంచ్ ఎట్టి సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.



## వరి, మొక్కజొన్న పంటను కొనుగోలు చేయాలి

## రైతు సంఘం

**టీ మీడియా ఏప్రిల్ 22 కూసుమంచి**
కల్లాలో నిల్వ ఉన్న వరి, మొక్కజొన్న పంటలను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని సీపీఎం ,అనుబంధ రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు వారి ఆధ్వర్యంలో కూసుమంచి తహసిల్దార్ సైదయ్యకు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కూసుమంచి మండల సిపిఎం పార్టీ కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, జిల్లా రైతు సంఘం నాయకులు మల్లెల సన్మతరావు మాట్లాడుతూ పంటలు నిల్వ ఉండి నెల రోజులు అవుతున్న ఇప్పటివరకు కొనుగోలు చేయకపోవడం పట్ల వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు సంక్షేమమే మా ధ్యేయం అని ప్రగల్బాలు పలుకుతున్న ప్రభుత్వాలు పేరుకే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాయని వారు విమర్శించారు. వెంటనే పంటలు కొనుగోలు జరగకపోతే రైతులకు ప్రకృతి విపత్తు నష్టం జరిగే ప్రమాదం ఉందని వారు గుర్తు చేశారు. తక్షణమే ప్రభుత్వం అధికారులు స్పందించి వరి మొక్కజొన్న పంటలను కొనుగోలు చేయాలని, అలాగే వరి ధాన్యం బోనస్ నిధులను రైతు ఖాతాల్లో జమ చేయాలని రాజశేఖర్ , సన్మత రావు లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బిక్కసాని గంగాధర్ కరుణబాబు నాగేశ్వరరావు జగన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలపై ఎన్‌డీ ఉద్యమాలు

### చెన్నంగులగడ్డలో లెనిన్ జయంతి నిర్వహణ



**టీ మీడియా,ఏప్రిల్22, సింగరేణి (కారేపల్లి):** ప్రజా సమస్యల పరిష్కారానికి సీ పీ ఐ ( ఎం ఎ ల్ ) న్యూడెమోక్రసీ ఉద్యమాలు నిర్మించి పోరాటం చేస్తుందని ఆ పార్టీ కారేపల్లి--కామేపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి భూక్య శివ అన్నారు.బుధవారం కారేపల్లి మండలం పాత చెన్నంగులగడ్డలో లెనిన్ జయంతి సందర్భంగా సీపీఐ(ఎంఎల్) ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా భూక్య శివ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు.దేశంలో మతోన్మాద, ఫాసిస్టు విధానాలు పెరుగుతున్నాయని, ప్రశ్నించే వారిపై నిర్బంధం పెరుగుతోందని ఆయన విమర్శించారు.దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు మళ్లిస్తున్నారని,సాధారణ ప్రజల సమస్యలు పరిష్కారం కాని పరిస్థితి నెలకొన్నదన్నారు.సమ సమాజ స్థాపనకు నూతన ప్రజాస్వామిక విప్లవమే మార్గమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నిధులు దుర్వినియోగానికి ప్రజాప్రతినిధులే బాధ్యులు

### నిబంధనలకు అనుగుణంగానే నిధుల ఖర్చు

### అవగాహన సదస్సులో డీపీవో రాంబాబు



**టీ మీడియా,ఏప్రిల్22, సింగరేణి (కారేపల్లి):**గ్రామపంచాయతీ నిధులను నిబంధనలకు అనుగుణంగానే ఖర్చు చేయాల్సి ఉంటుందని, నిధుల దుర్వినియోగానికి ప్రజాప్రతినిధులే బాధ్యులు అవుతారని ఖమ్మం జిల్లా పంచాయతీ అధికారి తేజావత్. రాంబాబు పేర్కొన్నారు.బుధవారం కారేపల్లి మండలం అప్పాయిగూడెం రైతు వేదికలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 2023-24, 2024-25, 2025-26 ఆర్థిక సంవత్సరాల ఎఫ్ఎఫ్సీ నిధులపై సర్పంచ్‌లకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా డీపీవో మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జిపిడిపి)కు అనుగుణంగా నిధులను వినియోగించాల్సి ఉంటుందన్నారు.నిధుల్లో టైడ్, అన్‌టైడ్ గ్రాంట్లు ఉంటాయని, టైడ్ గ్రాంట్లలో 50 శాతం పారిశుధ్య పనులకు,50 శాతం తాగునీటి సరఫరాకు ఖర్చు చేయాల్సి ఉంటుందని వివరించారు.ఆర్థిక రికార్డులను సక్రమంగా నిర్వహించి, నిధులను గడువు లోపల వినియోగించాలని సూచించారు.నియమావళి ఉల్లంఘించి నిధులు దుర్వినియోగం అయితే సర్పంచ్, ఉపసర్పంచ్‌తో పాటు కార్యదర్శి కూడా బాధ్యులు అవుతారని హెచ్చరించారు.నిధులను సమర్థంగా వినియోగించి ఆదర్శంగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ డి. పుష్పలత, డీఈ నరసింహారావు, ఏఈ నరేందర్ రావు, సర్పంచ్ సంఘం అధ్యక్షుడు రంజిత్ కుమార్, సింగరేణి, అప్పాయిగూడెం సర్పంచ్‌లు మేదరి వీర ప్రతాప్ (టోనీ), దండు ప్రవీణ్ , ఉప సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల కాపరికి న్యాయం చేసిన సీఐ



**టి మీడియా, ఏప్రిల్ 22 ,కోదాడ:** మోస పోయిన గొర్రెల కాపరి కి న్యాయం చేసి అతని కి భరోసా ఇచ్చి ఫ్రెండ్లీ పోలీస్ అనే మాటను కోదాడ సిఐ శివ శంకర్ నిలబెట్టుకున్నారు. బుధవారం పట్టణసీఐ శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్ నగర్ నుండి గొర్రెల మందను మేపుకోవడానికి కోదాడ ప్రాంతానికి వచ్చిన గొర్రెల కాపరి తన కుటుంబ సభ్యులకు అనారోగ్యం కావడంతో అత్యవసరంగా కొన్ని గొర్రెలను విక్రయించాడు. కాగా అతడు పూర్తి గా నగదు చెల్లించకుండా ఇబ్బందులు పెడుతుండడంతో సిఐనీ ఆశ్రయించాడు. నగదు ఇప్పించి అక్కున చేర్చుకున్నారు.



## శ్రీనివాసరావు కుటుంబానికి అండగా ఉంటా

### -ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పరామర్శ

**టి మీడియా, కొణిజర్ల, ఏప్రిల్ 22:**వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లిన క్రమంలో ప్రమాదవశాత్తు లైట్‌వెయిట్ బ్రిక్స్ ఫ్యాక్టరీ పైనుంచి పడి మృతి చెందిన లాలాపురం గ్రామ నివాసి నామా శ్రీనివాసరావు కుటుంబాన్ని వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ బుధవారం పరామర్శించారు. మృతుడి నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే,శ్రీనివాసరావుచిత్రపటానికిపూలమాలవేసినివాళులర్పించారు.అనంతరం మృతుడి భార్య రాజేశ్వరి, కుమారులు సాయి, శశిలను కలిసి వారిని ఓదార్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శ్రీనివాసరావు అకాల మరణం ఆ కుటుంబానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా, ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం కింద ఆ కుటుంబానికి ఇల్లు మంజూరు చేయిస్తానని మాట ఇచ్చారు.

ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు సూరంపల్లి రామారావు, రాంపూడి రోషయ్యతో పాటు పలువురు స్థానిక నాయకులు సంక్రాంతి నర్సయ్య, చింతనిప్పు చలపతి, చింతనిప్పు ప్రసాద్, పాసంలపాటి రవి, ఆనంద రావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం నాదెండ్ల భాస్కర్ రావు మృతి

### - మాజీ ఎంపీ నామ సంతాపం

**టి మీడియా, ఏప్రిల్ 22 ,ఖమ్మం:**మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ రావు మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో ప్రగాఢ సంతాపం తెలిపారు. 12వ లోక్‌సభకు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం నుండి ఆయన ప్రాతినిధ్యం వహించిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ దుఃఖ సమయంలో వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.



## రిటైర్డ్ ఉద్యోగుల ఐక్యత అవసరం.

### -జూలూరు గౌరీ శంకర్.

**టీ మీడియా, ఏప్రిల్ 22 ,కొణిజర్ల :**మండల పరిధిలోని తనికెళ్ల జెడ్పీ హైస్కూల్‌లో ఉపాధ్యాయుడు అనంతోజు పుల్లయ్య చారి పదవీ విరమణ సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్ సమాజంలో పౌర చైతన్యం అవసరాన్ని ప్రస్తావించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాళోజీ మార్గంలో పౌర సమాజం కదలక తప్పదని స్పష్టం చేశారు. సామాజిక మార్పుల ప్రతి దశలో కాళోజీ నారాయణరావు తన కవిత్వం, జీవితం ద్వారా పౌరవిద్యను అందించారని గుర్తుచేశారురు. జీపీఎఫ్, గ్రాట్యూటీ వంటి నిధులు అందక ఉద్యోగులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని చెప్పారు. 2024 నుంచి రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందకపోవడం తీవ్ర సమస్యగా మారిందని, ఖమ్మం జిల్లాలోనే కొందరు ఉద్యోగులు ఈ ఒత్తిడితో ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు.రిటైర్డ్ ఉద్యోగులు తమ హక్కుల కోసం సంఘటితం కావాల్సిన అవసరం ఉందని, ప్రశ్నించే స్వభావం తరగతి గదుల నుంచే ప్రారంభం కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సభకు కొణిజర్ల ఎంఈఓ అబ్రహం అధ్యక్షత వహించగా, టీఎన్జీవో నేత కూరపాటి రంగరాజు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ములక సురేష్, కట్టా శేఖర్, ఎన్. కృష్ణమోహన్, ఎస్‌టీయూ జిల్లా కార్యదర్శి కరామత్ అలీ, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు వై. వెంకటేశ్వర్లు, జివి సూర్యం, రిటైర్డ్ ఎంఈఓ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెతో డిపోల్లోనే బస్సులు

### -ధర్నాతో అద్దె బస్సుల హవా



**టీ మీడియా, ఏప్రిల్ 22, కొత్తగూడెం :** ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగింది.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ నిలబెట్టుకోకపోవడంతో కార్మిక సంఘాలు సమ్మెకు దిగాయి. సమ్మె ఎఫెక్ట్‌తో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భద్రాచలం, మణుగూరు, కొత్తగూడెం, ఇల్లందు డిపోల నుండి ఆర్టీసీ బస్సులు కదల్లేదు.. ఉదయం 7 గంటలకే ఆర్టీసీ కార్మికులతో పాటు కార్మిక సంఘ నాయకులు బస్ డిపోల ఎదుట పెద్ద ఎత్తున ధర్నాకు దిగారు. ఒక్క బస్సును కూడా డిపో నుండి కానివ్వకుండా చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ముందు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తానని హామీ ఇచ్చి రెండేళ్లు దాటుతున్న నేటికి హామీ అమలు కావడంతో కార్మికులు ప్రభుత్వంపై కన్నెర్ర చేశారు. ఆర్టీసీ సమ్మెతో ప్రభుత్వం ఆ డిపోల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ప్రైవేట్ బస్సులను తిప్పే ప్రయత్నం చేస్తుంది. రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రైవేటు బస్సులను డ్రైవర్లను ఏర్పాటు చేసి నడిపే ప్రయత్నం చేస్తున్నప్పటికీ ఆ బస్ ల లో ప్రయాణికులు వెళ్లడం లేదు.ప్రైవేట్ బస్సుల్లో అద్దె బస్సుల ఓనర్లు ప్రయాణికుల వద్ద ఇష్టం వచ్చినట్లు చార్జీలు వసూలు చేసి జేబులో వేసుకుంటున్నట్లు సమాచారం, రేపటినుండి మరింత ఉధృతంగా సమ్మె జరగనున్నట్లు ఆర్టిసి కార్మిక సంఘాలు చెప్తున్నారు.